RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 290 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్

బుధవారం 26 జూన్ 2024

## పాసుపుస్తకాలపై జగన్ ఫోటో తొలగించి..

# రాజముద్ర వేసి ఇస్తాం.!



- 9 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైతే...8 సార్లు
- కుప్పం నుంచే గెలిచాను.
- కుప్పం ప్రజలతో విడదీయలేని బంధం...
- మరు జన్మఉంటే మళ్లీ కుప్పం
- ముద్దుబిడ్డగానే పుడతా.!
- ప్రత్యేక ప్రణాళికతో కుప్పాన్ని దేశంలో
- మోడల్ నియోజకవర్గం చేస్తా.!
- కుప్పం బహిరంగ సభలో ముఖ్యమంత్రి
- నారా చంద్రబాబు నాయుడు




## అధ్యక్షా.! మమ్మల్ని ప్రధాన

# ప్రతిపక్షంగా గుర్తించండి.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 25:
అసెంబ్లీ ఎన్నికల్లో వైకాపా ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. 175 స్థానాల్లో పోటీ చేసిన ఆ పార్టీ కేవలం 11 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది.తగినంత సంఖ్యాబలం లేకపోవడంతో కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. ఈ నేపథ్యంలో వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడికి లేఖ రాశారు. " ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం సందర్భంగా.. మంత్రుల తర్వాత నాతో ప్రమాణం చేయించడం సంప్రదాయాలకు విరుద్ధం. ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా గుర్తింపు ఇవ్వకూడదని ముందుగానే నిర్ణయించినట్టున్నారు. విపక్షంలో ఎవరికి ఎక్కువ సీట్లు ఉంటే వారికే ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలని చట్టంలో ఉంది. ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటే 10శాతం సీట్లు ఉండాలని చట్టంలో ఎక్కడా లేదు. పార్లమెంటులో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ నిబంధన పాటించలేదు. అధికార కూటమి, స్పీకర్ ఇప్పటికే నాపట్ల శత్రుత్వం ప్రదర్శిస్తున్నారు. ఇలాంటి నేపథ్యంలో అసెంబ్లీలో గొంతు విప్పే పరిస్థితులు కనిపించడంలేదు. అసెంబ్లీలో ప్రధాన



ప్రతిపక్షపార్టీగా గుర్తింపుతోనే ప్రజాసమస్యలను బలంగా వినిపించే అవకాశం ఉంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎక్కడా ఈ నిబంధన పాటించలేదనే అంశాన్ని గుర్తు చేస్తున్నాను. 1984లో లోక్‌సభలో 543 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో తెదేపా 30 ఎంపీ సీట్లు గెలుచుకుంది. సభలో 10శాతం సీట్లు లేకపోయినప్పటికీ అప్పుడు తెదేపాకు చెందిన పర్వతనేని ఉపేంద్రను ప్రధాన ప్రతిపక్ష నేతగా గుర్తించారు.

మిగతా 2లో

## నేడు లోక్ సభ స్పీకర్ ఎన్నిక...

# టీడీపీ ఎంపీలకు విప్ జారీ.

**జూన్ 26న లోక్ సభ స్పీకర్ ఎన్నిక.**
**-లోక్ సభలో ఓటింగ్ జరిగే అవకాశం.**
**-టీడీపీ ఎంపీలు లోక్ సభకు తప్పనిసరిగా హాజరుకావాలన్న చీఫ్ విప్ హరీశ్ బాలయోగి.**

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 25:
లోక్ సభలో రేపు స్పీకర్ ఎన్నిక జరగనుంది. స్పీకర్ ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశాలు చాలా తక్కువగా ఉండడంతో, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సభ్యులందరూ రేపు లోక్ సభకు తప్పనిసరిగా హాజరై మద్దతు తెలపాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో, తన 16 మంది ఎంపీలకు టీడీపీ త్రీ లైన్ విప్ జారీ చేసింది. టీడీపీ ఎంపీలందరూ రేపు లోక్ సభకు తప్పనిసరిగా హాజరుకావాలని టీడీపీ చీఫ్ విప్ జీఎం హరీశ్ బాలయోగి విప్ లో స్పష్టం చేశారు. ఉదయం 11 గంటలకు లోక్ సభలో ఉండడంతో పాటు, ఎన్డీయే స్పీకర్ అభ్యర్థికి ఓటు వేయాలని విప్ జారీ చేశారు.
లోక్ సభ స్పీకర్ ఎన్నిక నేపథ్యంలో, రేపు ఉదయం 9.30 గంటలకు ఢిల్లీలో టీడీపీ లోక్ సభా పక్ష నాయకుడు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అధ్యక్షతన టీడీపీ ఎంపీలు సమావేశం కానున్నారు. స్పీకర్ ఎన్నికలో ఓటింగ్ విధానంపై ఎంపీలకు ఈ సమావేశంలో అవగాహన కల్పించనున్నారు. భేటీ అనంతరం టీడీపీ ఎంపీలంతా పార్లమెంటుకు తరలి వెళ్లనున్నారు.

## శాసన సభలో ప్రజల ఆకాంక్షలను

# ప్రతిఫలింపచేద్దాము

**-మహిళల రక్షణ విషయంలో ఎక్కడా రాజీపడవద్దు.**
**-గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనకు ఉక్కు పాదం మోపుతున్నాము.**
**-రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.**



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 25:
'మనపై ప్రజలు ఎన్నో ఆశలతో... ఆకాంక్షలతో ఉన్నారు. భారీ మెజారిటీలతో, 100 శాతం స్ట్రయిక్ రేట్ తో గెలిపించి శాసన సభకు పంపించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను సభలో ప్రతిఫలింపచేద్దాము' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. జనసేన పార్టీ శాసన సభ్యులకు మంగళవారం ఉదయం సభా వ్యవహారాలు, నియమావళి, సంప్రదాయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గారు, రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "మన నుంచి గెలిచినవారిలో ఎక్కువ శాతం శాసనసభ వ్యవహారాలకు కొత్తవారే. అందరం సభ నియమావళి, సంప్రదాయాలపై అవగాహన తెచ్చుకోవాలి. నియమావళిని పాటిస్తూ, సంప్రదాయాలను గౌరవించాలి. సభలో హుందాగా ఉండాలి. మన నడవడిక, చర్చించే విధానం ప్రజల మన్ననలు పొందాలి. సభలో కొద్ది రోజుల కిందటే ప్రమాణం చేశాము. ఇక్కడి నుంచి తొలి 100 రోజులు పాలనాపరమైన విషయాలపై అవగాహన, అధ్యయనంపై కూడా దృష్టిపెట్టండి. ప్రభుత్వ శాఖలను, పాలనపరమైన విధివిధానాలను, నిబంధనలను, పథకాలను, వాటి అమలు తీరునీ, సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా చేరుతున్నాయా లేదా... లాంటి విషయాలను అధ్యయనం చేయాలి. ఆ తరవాత మీరు చేసే చర్చలు ఎంతో బలంగా ఉంటాయి.

మిగతా 2లో



## తొలిసారి టీమిండియాకు ఎంపికైన తెలుగుతేజం

# నితీశ్ కుమార్ రెడ్డి

**జింబాబ్వేతో టీ20 సిరీస్ కుఎంపిక.**
**-ఏపీ బిడ్డ అంటూ సంతోషం వ్యక్తం చేసిన మంత్రి నారా లోకేశ్.**

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 25:
తెలుగుతేజం, డాషింగ్ బ్యాట్స్ మన్ నితీశ్ కుమార్ రెడ్డి తొలిసారిగా టీమిండియాకు ఎంపికైన సంగతి తెలిసిందే. జింబాబ్వే పర్యటన కోసం ఎంపిక చేసిన భారత జట్టులో నితీశ్ కుమార్ కు కూడా స్థానం కల్పించారు. ఇటీవల ఐపీఎల్ లో నితీశ్ కుమార్ మెరుపులు టీమిండియా సెలెక్టర్లను ఆకట్టుకున్నాయి. కాగా, నితీశ్ కుమార్ కు టీమిండియా అవకాశం లభించడం పట్ల ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. "మనవాడు నితీశ్ కుమార్ కు తొలిసారిగా టీమిండియా నుంచి పిలుపు రావడం పట్ల సంతోషిస్తున్నాను. దేశవాళీ క్రికెట్లో ఆంధ్రా క్రికెట్ సంఘానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మన ఏపీ బిడ్డ నితీశ్ కుమార్ ఈ ఏడాది జరిగిన ఐపీఎల్ లో అద్భుతంగా ఆడినందుకు తగిన కానుక లభించింది. జింబాబ్వేతో టీ20 సిరీస్ లో నితీశ్ కుమార్ రాణించాలని కోరుకుంటున్నాను. ఆల్ ది బెస్ట్ బ్రదర్" అంటూ నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు.





## దేశంలోనే రోల్ మోడల్ గా వ్యవసాయ రంగాన్ని తీర్చిదిద్దుతాం.!

**- మంత్రి అచ్చెన్నాయుడు**

2లో

## వైసీపీ జెండా పీకేస్తున్నారా..? ఇక కాంగ్రెస్ లో విలీనమేనా..?



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 25:
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పార్టీ జెండా పీకేయడానికి రెడీ అయిపోయారా? వైసీపీని కాంగ్రెస్ లో విలీనం చేయడం ఇక లాంఛనమేనా? మిగతాది 2లో...

# శాసన సభలో ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలింపచేద్దాము

*(మొదటి పేజీ తరువాయి)*
ఎప్పటికప్పుడు ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలి. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి సమంగా సాగాలి. గ్రామ స్థాయిలో మౌలిక వసతుల కల్పన ఎంతో అవసరం ఉంది. శాంతిభద్రతల పరిరక్షణకు ఎక్కడా రాజీపడవద్దు. మహిళల రక్షణకు ప్రాధాన్యం ఇవ్వండి. గంజాయి, మాదకద్రవ్యాల మాఫియా ఆందోళనకర పరిస్థితులు సృష్టించాయి. డ్రగ్స్ ముఠాలు, బ్లేడ్ బ్యాచ్ ల నుంచి యువతను కాపాడుకోవడం సమాజానికి ఎంతో అవసరం. ఆ ముఠాలపై ఉక్కుపాదం మోపుతున్నాము. మర్యాదపూర్వకమైన భాష వాడాలి విషయాన్ని చెప్పేటప్పుడు భావ తీవ్రత ఉండవచ్చు. భాష సరళంగా, మర్యాదపూర్వకంగా ఉండాలి. అధికారులు, ఉద్యోగులతో మాట్లాడేటప్పుడు, చర్చల్లో పరుష పదజాలం వాడవద్దు. ప్రజలతో గౌరవంగా ఉంటూ వారు తమ బాధలు, సమస్యలు చెబితే జాగ్రత్తగా వినాలి. నియోజకవర్గాల్లో జనవాణి చేపట్టండి మన పార్టీ నుంచి గెలిచిన ఎంపీలు, ఎమ్మెల్యేలకు అభినందన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించాము. ఈ కార్యక్రమం అయిన తరవాత మీరు నియోజకవర్గ స్థాయిలో అభినందన కార్యక్రమాలు చేపట్టండి. మీ గెలుపు కోసం తోడ్పడిన కూటమి నాయకులను, మన పార్టీ నాయకులను అభినందించండి. పార్టీ కోసం క్షేత్ర స్థాయిలో నిస్వార్థంగా పని చేసిన జన సైనికులు, వీర మహిళలను, సభలు, కార్యక్రమాల్లో వాలంటీర్లుగా పని చేసిన వారిని గుర్తించండి. వారి కోసం ప్రత్యేకంగా కృతజ్ఞత కార్యక్రమాలు నిర్వహించాలి. వారితో గౌరవభావంతో ఉండాలి. మన పార్టీ శ్రేణులను బలోపేతం చేసే బాధ్యత మీపై ఉంది. ఇటువంటి అవగాహన చర్చలు ప్రతి నెల నిర్వహించుకుందాము. అలాగే నియోజకవర్గాల్లో పర్యటించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాము. జనసేన పక్షాన చేసిన జనవాణి కార్యక్రమం ఎంతో విజయవంతం అయింది. మీరు కూడా నియోజకవర్గ స్థాయిలో ప్రతి నెలా జనవాణి చేపట్టండి" అన్నారు. బడ్జెట్ సమావేశాల చర్చల్లో ప్రభావశీలంగా పాల్గొనాలి నాదెండ్ల మనోహర్రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "బడ్జెట్ సమావేశాలు త్వరలో మొదలు కాబోతున్నాయి. నూతనంగా ఎన్నికైన సభ్యులు ఈ సమావేశాల ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకోగలుగుతారు. మనం సభలో లేవనెత్తే అంశాలు, చర్చల్లో పాల్గొనేందుకు తగిన అధ్యయనం చేయాలి. మన నియోజకవర్గ అంశాలను ప్రస్తావించడంతోపాటు వాటిని రాష్ట్ర స్థాయి కోణంలో కూడా సభలో చర్చించడం కూడా ముఖ్యం" అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శాసన సభ్యులు పాల్గొన్నారు.

# అధ్యక్షా.! మమ్మల్ని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించండి.!

*(మొదటి పేజీ తరువాయి)*
1994 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో 294 సీట్లకుగాను కాంగ్రెస్ 26 సీట్లు మాత్రమే సాధించింది. 10 శాతం సీట్లు కాంగ్రెస్‌కు లేకపోయినా పి.జనార్దన్‌రెడ్డిని ప్రధాన ప్రతిపక్ష నేతగా గుర్తించారు. 2015లో దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాలకు గాను భాజపా కేవలం 3 సీట్లు సాధించినప్పటికీ ఆ పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇచ్చారు. ప్రజల తరఫున అసెంబ్లీలో గొంతు విప్పడానికి తగిన సమయం లభించాలనే ఉద్దేశంతో ఈ లేఖ రాస్తున్నా. ప్రతిపక్ష పార్టీగా గుర్తింపుతో సభా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చట్టబద్ధమైన భాగస్వామ్యం లభిస్తుంది. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని లేఖను పరిశీలించాలని కోరుతున్నా" అని జగన్ పేర్కొన్నారు.

# వైసీపీ జెండా పీకేస్తున్నారా..? ఇక కాంగ్రెస్ లో విలీనమేనా..?

*(మొదటి పేజీ తరువాయి)* అన్న అనుమానాలు ఇప్పుడు రాజకీయవర్గాలలో గట్టిగా వ్యక్తమౌతున్నాయి. పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయడానికి రెడీ అయిపోయిన ఆయన ఆ లాంఛనం పూర్తి చేయడానికి తన సోదరి షర్మిల నడిచిన దారిలోనే నడుస్తున్నారన్న చర్చ కూడా బలంగా వినిపిస్తోంది. పులివెందుల నుంచి ఆయన బేంగళూరు వెళ్లింది కూడా పార్టీ విలీనంపై కాంగ్రెస్ సీనియర్ నేత, కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో సంప్రదింపుల కోసమేనని అంటున్నారు. షర్మిల కూడా తన వైఎస్సార్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయడానికి డీకేనే ఆశ్రయించారు. ఇప్పుడు జగన్ కూడా అదే దారిలో నడుస్తున్నారని అంటున్నారు. అయితే జగన్ తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయడానికి ఒక షరతు పెట్టారని అంటున్నారు. ఇంతకీ ఆ షరతు ఏమిటయ్యా అంటే తన సోదరిని కాంగ్రెస్ దూరం పెట్టాలి. తన దారికి ఆమె అడ్డు ఉండకూడదు. ఈ షరతుకు కాంగ్రెస్ అంగీకరిస్తుందా అన్నది పక్కన పెడితే.. జగన్ ఇంకెంత మాత్రం వైసీపీని కొనసాగించే ఉద్దేశం లేదన్నది మాత్రం స్పష్టమౌతోందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం కూటమి అధికారంలోకి రావడం, అటు కేంద్రంలో కూడా తెలుగుదేశం పార్టీ కీలక పాత్రపోషిస్తుండటంతో బలమైన జాతీయ పార్టీ అండ లేకుండా మనుగడ కష్టమన్న భావనకు జగన్ వచ్చారని అంటున్నారు. దీంతో ఆయన కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అంటున్నారు. తనపైన సిబిఐ, ఈడీ కేసులతో పాటు, బాబాయ్ మర్డర్ కేసు కూడా వేలాడుతూ ఉండటంతో జాతీయ పార్టీ సాయం లేనిదే బ్రతికి బట్టకట్టటం కష్టమని భావించిన జగన్ వైసీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలన్న నిర్ణయానికి వచ్చారని రాజకీయవర్గాలలో చర్చ జరుగుతోంది. ఇందుకు బెంగుళూరు వేదికగా జగన్ చర్చలు జరుపుతున్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, డీకే శివకుమార్ తో బుధవారం రాత్రి భేటీ అయిన జగన్, కాంగ్రెస్ నుంచి షర్మిలని పక్కన పెడితే, తాను వైసీపీని కాంగ్రెస్ లో విలీనం చేస్తానని ఆఫర్ ఇచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అయితే ఇందుకు డీకే నుంచి ఎటువంటి సానుకూలతారాలేదనీ, హైకమాండ్ తో చర్చిస్తానని మాత్రమే అన్నారని తెలుస్తోంది. ఇక ఈ విషయంలో జగన్ కు కాంగ్రెస్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు అంతంతమాత్రమేనని కూడా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. జగన్ పార్టీని విలీనం చేసుకుంటే జగన్ పాపాలు కాంగ్రెస్ కు కూడా అంటుతాయని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారంటున్నారు.

# దేశంలోనే రోల్ మోడల్ గా వ్యవసాయ రంగాన్ని తీర్చిదిద్దుతాం.! - మంత్రి అచ్చెన్నాయుడు

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 25:
దేశంలోనే రోల్ మోడల్ గా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగాన్ని తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం మంగళగిరి లోని కార్యాలయంలో వ్యవసాయ శాఖ, కో-ఆపరేటివ్ శాఖ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు చెప్పిన విధానాన్ని చూస్తుంటే వ్యవస్థలన్నిటిని గత ప్రభుత్వం చిన్నాభిన్నం చేసిందని విమర్శించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న సమయంలో వ్యవస్థలను గాడిలో పెట్టడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందే విధంగా కృషి చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో మాట్లాడి రెండు రోజుల్లో బ్యాంకర్లతో సమావేశం జరిపి లోన్లు కూడా ఇచ్చే విధానంపై ఆలోచిస్తున్నామని అన్నారు. దేశానికి వెన్నెముక రైతే అని చెప్పే మాటల కన్నా చేతల్లో చేసి చూపించాలని అందుకు చంద్రబాబునాయుడు నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని దేశంలోని అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్ ఉండే విధంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అదేవిధంగా 26 జిల్లాల్లో పర్మిషన్ లేకుండా మాజీ ముఖ్యమంత్రి జగన్ హన్ రెడ్డి పార్టీ ఆఫీసులు ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణం చేశారని తెలిపారు. వీటిపై విచారణ చేస్తున్నామని అన్నారు. కేంద్ర కార్యాలయాన్ని చట్ట ప్రకారమే కూల్చి వేయడం జరిగిందని అన్నారు. టిడిపి పాలనలో కక్ష సాధింపు చర్యలు ఉండబోవని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 164 అసెంబ్లీ స్థానాలను రాష్ట్ర ప్రజలు ఎన్డీఏ కూటమికి ఇవ్వడం జరిగింది అన్నారు. ప్రజా తీర్పును శిరసా వహించి ప్రజల కోసం ప్రజా పాలన చేస్తామని అచ్చెన్నాయుడు అన్నారు.

# ఏపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో.. రామోజీరావు సంస్మరణ సభ.!




ఆంధ్ర ప్రగతి అమరావతి, జూన్25:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 27వ తేది గురువారం సాయంత్రం 4గం.ల నుండి రాత్రి 7గం.ల వరకు విజయవాడ సమీపంలోని కానూరు 100 అడుగుల రోడ్డు వద్ద గల ప్రాంతంలో ఈనాడు గ్రూపుల సంస్థ అధినేత దివంగత రామోజీరావు సంస్మరణ సభ జరగనుంది. ఈ సంస్మరణ సభ ఏర్పాట్లపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ,ఎక్సైజ్ శాఖామాత్యులు కొల్లు రవీంద్ర,రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖామాత్యులు కె.పార్థసారథి,రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్,రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు తోకూడిన మంత్రుల బృందం అధికారులతో సమీక్షించింది. ఈసందర్భంగా వివిధ శాఖల వారీగా చేపడుతున్నఏర్పాట్లను మంత్రుల బృందం సమీక్షించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు సహా పలువురు మంత్రివర్గ సభ్యులు,కేంద్ర మంత్రులు,ఇతర ప్రజా ప్రతినిధులు,సినీ,పత్రికా,మీడియా,వ్యాపార,వాణిజ్య, రచయితలు సహా పలు రంగాలకు చెందిన ప్రముఖులు సుమారు 7వేల మందికి పైగా ఈసంస్మరణ సభకు హాజరు కానున్న నేపథ్యంలో ఈకార్యక్రమాన్నివిజయ వంతం చేసేందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని మంత్రుల బృందం అధికారులను ఆదేశించింది. ఈ సమావేశంలో కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ,ఎన్టిఆర్ జిల్లా సంయుక్త కలక్టర్ జి.సంపత్ కుమార్ ఈసంస్మరణ సభకు సంబంధించి చేస్తున్నపలు ఏర్పాట్లను మంత్రులకు వివరించారు. ముఖ్యంగా ప్రధాన వేదిక,దాని ప్రాంగణంలో చేస్తున్న ఏర్పాట్లను,హాజరు కానున్న ప్రముఖులకు సంబంధించి చేస్తున్నవసతి,రవాణా ఇతర ఏర్పాట్లు తదితర అంశాలపై వివరించారు. దివంగత రామోజీరావు జీవిత చరిత్రకు సంబంధించిన పొటో ఎగ్జిబిషన్ తోపాటు, ఆడియో వీడియో ప్రదర్శన వంటివి ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈసమావేశంలో సమాచార శాఖ అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత,జాయింట్ డైరెక్టర్లు టి.కస్తూరి భాయి,ఎస్.సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పాసుపుస్తకాలపై జగన్ ఫోటో తొలగించి..రాజముద్ర వేసి ఇస్తాం.!

ఆంధ్ర ప్రగతి కుప్పం జూన్ 25:రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో సంక్షేమానికి పెద్దపీట వేసి...అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నాటి వైసీపీ ప్రభుత్వం రూ.10 ఇచ్చి ప్రజల నుండి రూ.100 దోచిందని...తమ ప్రభుత్వం రూ.15 ఇచ్చి...రూ.100 సంపాదించే మార్గం చూపుతుందని అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా, పేదరికం లేని సమాజం సాధించేలా పాలన అందిదస్తామని ముఖ్యమంత్రి అన్నారు. తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా సీఎం మొదటి రోజు శాంతిపురం మండలం, చిన్నారిదొడ్డి వద్ద హంద్రీనీవా సుజల శ్రవంతి కుప్పం బ్రాంచ్ కెనాల్ ను పరిశీలించారు. అనంతరం కుప్పంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...."నేను 9వ సార్లు ఎమ్మెల్యే అయితే...రూ.8 సార్లు కుప్పం నుండే విజయం సాధించాను. అన్ని ఎన్నికల్లో తిరుగులేని మెజారిటీతో కుప్పం ప్రజలు నన్ను గెలపించారు. నామినేషన్ కు నేను రాకపోయినా మీరే నా తరపున వేశారు. మళ్లీ జన్మంటూ ఉంటే కుప్పం ముద్దు బిడ్డగానే పుడతాను. 164 మంది ఎమ్మెల్యేలతో కూటమి గెలిచింది....వైసీపీని చిత్తుగా ఓడించారు. ప్రజాస్వామ్యంలో విర్రవీగితే వైసీపీకి పట్టిన గతే ఎవరైనా పడుతుంది. చిత్తూరు పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ స్థానాలకు 7 స్థానాలను ప్రజలు గెలిపించారు. 20 పార్లమెంట్లలో 7కు 7 స్థానాలు గెలివడం ఒక చరిత్ర. 21 పార్లమెంట్ స్థానాలు కూటమికి ఇచ్చారు. వైసీపీ ఒక అరాచక పార్టీ. దాన్ని ఇంటికి పంపడానికి టీడీపీ, జనసేన, బీజేపీ జట్టుకట్టాయి. ఈ ఎన్నికల ద్వారా రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తిరిగరాయబోతున్నాం. నేను చేపట్టబోయే ఏ కార్యక్రమాన్ని అయినా ఇక్కడే ప్రయోగించి...ఆ తర్వాత రాష్ట్రంలో అమలు చేస్తా." అని సీఎం అన్నారు. మొన్నటి ఎన్నికల్లో చదువుకున్న అభ్యర్థులకు ఎమ్మెల్యేలుగా అవకాశం ఇచ్చాం. కేబినెట్ లో 17 మంది కొత్తవారికి అవకాశం ఇచ్చాం. 7 మంది మొదటిసారి గెలిచి...మొదటి సారి మంత్రులు అయ్యారు. యువతకు టీడీపీ ప్రాధాన్యం ఇస్తుంది. బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తుంది. పామాజిక న్యాయానికి పెద్దపీట వేశాం. కుప్పంలో నాకు సామాజికవర్గం లేదు..వెనకబడిన వర్గాలే నా సామాజిక వర్గం లేదు. 8 మంది బీసీలకు మంత్రి పదవులు ఇచ్చాం. నాలుగో సారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశాను. మొదటి పర్యటనలో భాగంగా పోలవరం ప్రాజెక్టును సందర్శించాను...రెండో పర్యటన రాష్ట్ర భవిష్యత్తు అయిన అమరావతిలో పర్యటించాను. ఆ తర్వాత అసెంబ్లీ, కేబినెట్ సమావేశాలు పెట్టుకున్నాం. నా ప్రత్యక్ష దేవుళ్లు అయిన కుప్పం ప్రజలను కలవడానికి వచ్చాను. ప్రజా క్షేత్రానికి వెళ్లేందుకు ఇక్కడి నుండే శ్రీకారం చుట్టాను. కుప్పం ప్రజలకు రుణపడి ఉన్నా. ఐదేళ్లలో మీ రుణం తీర్చుకుంటా. భగవంతుడు నాకు ఇచ్చిన శక్తినంతా ఉపయోగించి కుప్పంను అన్ని విధాలా అగ్రస్థానంలో ఉంచుతా. పేదరికం లేని సమాజం నా లక్ష్యం. 1989లో మొదటి సారి కుప్పం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచాను...అప్పటి నుండి 8 సార్లు వరుసగా గెలిచాను." అని సీఎం చంద్రబాబు అన్నారు. "2019 నుండి 2024 వరకు ఒక పీడకల. ఐదేళ్లు అరాచకం సృష్టించారు...దౌర్జన్యాలు చేశారు. నా జోలికే వచ్చారు. అన్నాక్యాంటీన్ పెట్టి అన్నం పెట్టాలనుకుంటే వైసీపీ నేతలు దౌర్జన్యం చేశారు. కుప్పంలో గ్రానైట్ మొత్తం తినేసి కేజీఎఫ్ తలపించేలా దోపిడీ చేశారు. నేను కుప్పం వస్తున్నానంటే జీవో-1 ద్వారా మన వాళ్లపై దాడులు చేసి కేసులు పెట్టారు...30 మందిని జైల్లో పెట్టారు. ఇది నేను మర్చిపోతానా.? నాకు ఎవరిపైనా కోపం లేదు...కుప్పం ప్రజలపై ప్రేమ మాత్రమే ఉంది. ఎన్టీఆర్ విగ్రహం సాక్షిగా చెప్తున్నా...కుప్పంలో రౌడీ యిజం చేస్తే అదే చివరి రోజు. రౌడీ యిజం, గంజాయి కుప్పంలో ఉండటానికి వీలులేదు. కుప్పం మున్సిపాలిటీలో పన్నులు పెంచారు తప్ప అభివృద్ధి లేదు. మోడల్ మున్సిపాలిటీగా కుప్పంను మార్చుతాం. ఔటర్ రింగ్ రోడ్ వేస్తా. నాలుగు మండల కేంద్రాలను అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతాం." అని సీఎం చంద్రబాబు అన్నారు.
రూ.2 లకే 20 లీటర్ల నీళ్లు ఇస్తే దాన్ని కూడా నాశనం చేశారు. కుళాయి ద్వార ప్రతి ఇంటికి నీళు అందిస్తా. హంద్రీనీవా కాలువను ఎన్టీఆర్ ప్రారంభించారు. నేను వి.కోట వరకు నీళ్లు తెచ్చాను. 5 ఏళ్లలో వైసీపీ హయాంలో 5 కి.మీ మేర కూడా నీళ్ల తీసుకురాలేదు. సినీ సెట్టింగులు పెట్టి ట్యాంకర్లలో నీళ్లు తెచ్చి కాల్వలో పోశారు. వైసీపీకి ఏమాత్రం రైతులపై ప్రేమ లేదు. అన్ని సాగునీటి ప్రాజెక్టులు నిర్వీర్యం అయ్యాయి. త్వరలోనే సాగునీటి ప్రాజెక్టుల దుస్థితిపై శ్వేత పత్రం విడుదల చేస్తాను. హంద్రీనీవా ద్వారా అన్ని చెరువులు నింపి కుప్పంలో కరవు అన్నది లేకుండా చేస్తాం. యామిగానిపల్లె, మనమాదన పల్లెలో రెండు చెరువులు నిర్మించి టీఎంసీ మేర నీటిని నింపుతాం. చెక్ డ్యాములు నిర్మించి నీళ్లు నిల్వ చేస్తాం. అవసరమైతే లిఫ్ట్ లు పెట్టి పొలాలకు నీళు ఇస్తాం. సాగునీళ్లు ఇస్తే ఇక్కడి రైతులు బంగారం పండిస్తారు..ఇక్కడ అన్ని రకాల పంటలు పండిస్తారు. కుప్పం పట్టు పరిశ్రమకు కేంద్ర బిందువు. ఇక్కడ విమానశ్రయ నిర్మాణాన్ని చేపడితే దుర్మార్గులు నిలిపేశారు. వాణిజ్య పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తాం. నాడు నేను ఆవులు పట్టిస్తే ఎగతాళి చేశారు..కానీ ఇప్పుడు అవే జీవనాధారం అయ్యాయి. పాల ఉత్పత్తిని పెంచుతాం...గొర్రెల పెంపకాన్ని ప్రోత్సహిస్తాం. పేదరిక నిర్మూలన నా జీవిత ఆశయం...పేదరికం లేని కుటుంబం రావాలి. కుప్పం ఏరియా డెవలెప్మెంట్ అథారిటీ మళ్లీ ఏర్పాటు చేస్తాను. మల్లనూరు, రాళ్లమదుగూరును మండలాలుగా చేస్తున్నాం. కృష్ణగరి, కేజీఎఫ్, బెంగళూరు, చెన్నై కుప్పం దగ్గరగా ఉంటుంది...అభివృద్ధి చేసుకోవడానికి బ్రహ్మాండంగా ఉంటుంది." అని సీఎం చంద్రబాబు అన్నారు.
యువతకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నాది. కుప్పంకు టెక్స్ టైల్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, వివిధ రకాల పరిశ్రమలు వస్తే ఉద్యోగాలు వస్తాయి. ద్రవిడ యూనివర్సిటీపై దృష్టి పెట్టి ప్రక్షాళన చేస్తా. యూనివర్సిటీ సిబ్బందికి జీతాలు సరిగా ఇవ్వడం లేదు...జీతాలు కూడా విడుదల చేయిస్తా. ఎడ్యుకేషన్ హబ్ గా కుప్పంను మార్చుతాం. మనం కట్టిన కమ్యూనిటీ భవనాలను గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసింది...వాటిని పూర్తి చేస్తాం. తిరుపతి గంగమ్మ, నల్లప్ప కొండ గేటురాయిస్వామి ఆలయం, కోదండ రామాలయం, ధర్మరాజుల ఆలయాలను అభివృద్ధి చేస్తాం. వైసీపీ నేతలు గంజాయిని కూడా పెరట్లో పెంచారు...గంజాయి సరఫరాపై ఉక్కు పాదం మోపుతాం. వైసీపీ అరాచకాలు చూసిన ప్రజలు కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గాజువాక, బీమిలి, మంగళగిరిలో 90 వేలకు పైగా మెజారిటీని ప్రజలు కూటమి అభ్యర్థులకు ఇచ్చారు. పవన్ కళ్యాణ్ కూడా భారీ మెజారిటీతో గెలిచారు.. ప్రజలకు అండగా నిలబడతారన్న నమ్మకంతోనే గెలిపించారు. నా ఇంట్లో ఆడపడుచులు ఎప్పుడూ బయటకు రాలేదు..కానీ మొన్నటి ఎన్నికల సమయంలో రావాల్సి వచ్చింది. వైసీపీ చేసిన అరాచకాలకు మహిళలు కూడా ఇంటి నుండి బయటకు వచ్చి పోరాడారు. వైసీపీ ఐదేళ్ల పాటు చేసిన తప్పులు, అరాచకాలతో నేను మోయలేనన్ని సమస్యలు తెచ్చి పెట్టారు. అప్పులు విపరీతంగా చేశారు. అయినా కష్టాలున్నాయని పారిపోయేవాన్ని కాదు. ఎక్కడెక్కడ అప్పులు తెచ్చారో అంతుబట్టటం లేదు. త్వరలో 7 అంశాలపై శ్వేత పత్రాలు విడుదల చేయబోతున్నాం." అని సీఎం చంద్రబాబు అన్నారు.
"16,347 పోస్టుల భర్తీకి ఇచ్చిన మాట ప్రకారం సంతకం చేశాం...కేబినెట్ లో కూడా ఆమోదం తెలిపాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి పట్టాదారుపుస్తకాలపై బొమ్మలు ముద్రించుకున్నారు. టైటిల్ రిజిస్ట్రేటర్ ను పెట్టుకుని భూములు దోచుకోవాలని చూశారు. అందుకే ఈ నల్ల చట్టాన్ని రద్దు చేసేందుకు కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నాం. పాసుపుస్తకాలపై జగన్ ఫోటో తొలగించి..రాజముద్ర వేసి పుస్తకాలు రైతులకు అందిస్తాం. పెన్షన్ ను కూడా రూ.4 వేలకు పెంచాం...మూడు నెలల బకాయి కలిపి జూలైలో రూ.7 వేలు ఇవ్వబోతున్నాం. అన్న క్యాంటీన్లు కూడా 183 ప్రారంభించబోతున్నాం...వాటిని కూడా పెంచుకుంటూ పోతాం. స్కిల్ గణన కూడా చేపట్టి ఎవరికి ఎలాంటి ఉద్యోగాలు ఇవ్వాలో చేస్తాం. సమైక్యరాష్ట్రంలో ఏర్పాటు చేసిన డ్వాక్రా సంఘాలు బలంగా తయారయ్యాయి. పసుపుకుంకుమ కింద ప్రతి డ్వాక్రా మహిళకు గతంలో రూ.10 వేలు అందించాం. వడ్డీలేని రుణాలు అందించాం. డ్వాక్రా సంఘాల మహిళలను లక్షాధికారులను చేస్తాం. డ్వాక్రా సంఘాలకు పూర్వ వైభవం తీసుకొస్తాం. సూపర్-6 కూడా అమలు చేస్తాం." అని అన్నారు. అమరావతి రాజధానికి పలువురు విరాళాలు అందించారు. కుప్పం పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబుకు విరాళాలకు సంబంధించిన చెక్కులను అందించారు. చిత్తూరు జిల్లా డ్వాక్రా సంఘాల తరపున రూ.4.5 కోట్లు, రామకుప్పంకు చెందిన టీడీపీ నేత ఆనందరెడ్డి రూ.5 లక్షలు, కుప్పంకు చెందిన ప్రేమ్ కుమార్ రూ.లక్షను విరాళంగా అందించారు. సందర్భంగా వారిని సీఎం చంద్రబాబు అభినందించారు.

# చిరుత పులి దాడిలో మహిళ మృతి

ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 25:
చిరుత పులి దాడిలో మహిళ మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. మహానంది సిరివెళ్ల మండలాల పరిధిలోని నల్లమల అడవి ప్రాంతంలో ఉన్న పచ్చర్ల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ షేక్ మెహరున్ బి కట్టెల కోసం అడవి ప్రాంతంలో వెళ్లినప్పుడు, చిరుత పులి దాడిలో మృతి చెందిందని వారి బంధువులు తెలిపారు. కట్టల కోసం అడవి ప్రాంతంలోకి వెళ్లి, ఎంతసేపటికి ఇంటికి రాకపోవడంతో, వారి బంధువులు వెళ్లి చూడగా పులి దాడిలో మృతి చెంది ఉందని తెలిపారు. వెంటనే వారు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందజేశారు. చలమా రేంజ్ ఆఫీసర్ ఈశ్వరయ్య, డిఆర్ఓ రాజు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. చిరుత పులి దాడిలో మహిళా మృతి చెందడంతో అక్కడి స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు.

# ధర్మాచరణమే మనిషికి ధైర్యాన్ని ప్రసాదిస్తుంది

### -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.



ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జూన్ 25:
ఆరాధనకు అలవాటు పడిన చిత్తము ఆవేదనకు దూరమవుతుందని, ఆవేదనను కల్పించే పరిస్థితులు ఆసన్నమైనపుడు ఎవరు శాంతిని కోల్పోకుండా ఉంటారో వారే ధైర్యవంతులని, ధర్మాచరణమే మనిషికి ధైర్యాన్ని ప్రసాదిస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, ఆళ్ళగడ్డ మండలం, బాచేపల్లితాండా లోని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరం నందు వారు ధార్మిక కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు శ్రీమద్రామాయణం లోని కొన్ని ఘట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్, శీల హరిదాస ఠాకూర్ దాస్, ఉపాధ్యాయులు తల్లం వెంకటేశ్వర్లు, ధర్మ ప్రచార మండలి సభ్యులు టి.వి. వీరాంజనేయరావు, సర్పంచ్ నరేంద్ర, పురోహితులు రఘునాథ శర్మ, పూజారి మూడే గోవింద స్వామి, ధర్మ ప్రచారకులు నరసింహ రావు, రాజా నాయక్, నరసింహ నాయక్, వెంకట నాయక్, సేవా నాయక్, బుక్యే ధనకా నాయక్, బుక్యే కృష్ణానాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు మనవి




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 25:
నంద్యాల పట్టణం 10వ వార్డు బైరమల్ వీధికి చెందిన అన్ని వ్యాపార షాపుల యజమానులం రాసుకున్న విన్నపం తెలియజేయడం ఏమనగా నిత్యం 10వ వార్డు బైరమల్ వీధిలో ఉన్న షాపులకు ఎంతోమంది పల్లెల నుండి బస్టాండ్ లో దిగి బైర్మల్ వీధి నుండీ కల్పనా సెంటర్ వరకు మా షాపులకు ప్రజలు మహిళలు వస్తూ ఉంటారు మరియు గాంధీ చౌక్, బంగారు షాపులు సంతలకు నిత్యం ప్రజలు వస్తూ ఉంటారు వారికి సరైన మరుగుదొడ్లు మరియు మౌలిక సదుపాయాలు లేక మహిళలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కావున దయవుంచి మా బైరుమల్ వీధిలో మున్సిపల్ హైస్కూల్ పక్కన ఉన్న మున్సిపల్ మరుగుదొడ్ల స్థానంలో సులబ్ కాంప్లెక్స్ కడితే అందరికీ నడిబొడ్డున ఉంటుంది దయచేసి వీలైన తొందర్లో తమరు మున్సిపల్ కమిషనర్ కు చెప్పి అక్కడ ఏర్పాట్లు చేయవలసిందిగా బైర్మల్ వీధి యజమానులందరం తమరిని వేడుకుంటున్నాం. నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆదేశాల మేరకు 10వ వార్డు ఇంచార్జ్ బి.గోవిందనాయుడు ఆధ్వర్యంలో మంత్రి ని కలిసి విన్నవించడం జరిగినది మంత్రిగారు సానుకూల స్పందించి కమిషనర్ కి ఫార్వర్డ్ చేయడం జరిగినది షాప్ యజమానులంతా మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం ఇచ్చి మా సమస్యను సాల్వ్ చేయవలసిందిగా కోరడమైనది కమిషనర్ కూడా సానుకూలంగా స్పందించడం జరిగినది.

# ప్రతిఒక్కరు మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని నివారించాలి

### -సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫీ.

### డోన్ టి ఆర్ నగర్ ఎంపిపి స్కూల్ హెచ్ ఎమ్ జి. సురేంద్రనాథ్ రావు






ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 25:
జూన్ 25 న స్వాతంత్ర్య సమరయోధురాలు సుచేతా కృపలానీ జయంతి సందర్భంగా మరియు విద్యార్థులకు ఆరోగ్యం,వాతావరణ కాలుష్యం పై అవగాహన సదస్సుడోన్ పట్టణంలోని టి ఆర్ నగర్ లోని ఎంపీపీ స్కూల్ నందు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో స్కూల్ హెచ్ ఎం జి.సురేంద్రనాథ్ రావు అద్యక్షతన స్వాతంత్ర్య సమరయోధులు మొదటి మహిళా ముఖ్యమంత్రి సుచేతా కృపలానీ జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించి వారిని స్మరించుకున్నారు.
ఈ సందర్భంగా స్కూల్ హెచ్ ఎమ్ జి. సురేంద్రనాథ్ రావు, ఉపాధ్యాయులు ఎస్. శంషాద్ బేగం,, సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ.. మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి డోన్ టి ఆర్ నగర్ ఎంపిపి స్కూల్ హెచ్ ఎమ్ జి. సురేంద్రనాథ్ రావు కోరారులిఅలాగే సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి విద్యార్థులకు ఆరోగ్యం,కాలుష్యం పై అవగాహణ కలిగించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా దోమకాటు నుంచి వచ్చేవిష జ్వరాల నుంచి కాపాడుకోవచ్చని తెలియజేశారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గాలిలో ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలి. వాతావరణ కాలుష్యానికి హానికరమైన ప్లాస్టిక్ నిరోధించాలి. ప్లాస్టిక్ ని వాడకుండా మన ఆరోగ్యాలు మనమే కాపాడుకోవాలి. విరివిగా మొక్కలు నాటి మహావృక్షాలుగా తయారు చేసి వాతావరణ కాలుష్యాన్ని నివారించి ఓజోన్ పరిరక్షణ - ఓజోన్ పొరను రక్షించుకోవాలని తెలిపారు. ఆరోగ్యం పై జాగ్రత్తగా ఉండాలని వైద్యనిపుణులను సంప్రదించకుండా నొప్పులు మాత్రలు వాడరాదు. చేతులు శుభ్రంగా కడుక్కోవాలని , తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు ముక్కు,నోటికి చేతిరుమాలు అడ్డం పెట్టుకోవాలని,నీళ్ళు శరీరానికి తగ్గట్టుగా త్రాగాలని, ముఖ్యంగా పిల్లలు జంక్ ఫుడ్ తినరాదని, తగిన సమయం నిద్రపోవాలని, బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయకూడదని, జ్వరం వచ్చిందంటే ప్రభుత్వ వైద్యశాలలో వైద్యనిపుణులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.

# జూన్ 25 భారతదేశ ప్రజలకు చీకటి రోజు




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 25:
నంద్యాలలోని రామకృష్ణ డిగ్రీ కాలేజ్ ఆడిటోరియంలో భారతీయ జనతా పార్టీ కేంద్ర రాష్ట్ర సూచన మేరకు" ఎమర్జెన్సీ వ్యతిరేక దినం" సందర్భంగా బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికిబిజెపి పార్టీ జిల్లా కోఆర్డినేటర్ అభిరుచి మధు ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ 1975 సంవత్సరం జూన్ 25వ తారీకు భారతదేశ ప్రజలకు ఒక చీకటి దినంగా.. అలాగేప్రజల హాక్కులను కాలరాసన్తూ అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ తన సొంత ఏజెండాతో ప్రతిపక్ష పార్టీ కి చెందిన జనసంగ్ నాయకులను సైతం లెక్కచేయకుండా కొన్ని లక్షల మందిని జైలు పాలు చేసి వారి కుటుంబాలను నాశనం చేయడం జరిగింది అని తెలియచేసారు. ఎమర్జెన్సీ వ్యతిరేక దినం కార్యక్రమానికి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఇంటి ఆదినారాయణ మాట్లాడుతూ అప్పటి పరిస్థితులను పార్టీ నాయకులకి సవివరంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా ఎమర్జెన్సీ టైంలో త్యాగాలు చేసిన సీనియర్ నాయకులను గుర్తించి నంద్యాలలోని బిజెపి సీనియర్ నాయకులు కసేట్టి కృష్ణమూర్తి ని బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తాడి రామకృష్ణారెడ్డి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బత్తిని స్వాతి తూము శివారెడ్డి గురుబ్రహ్మం లక్ష్మిరెడ్డి ఉపేంద్ర రెడ్డి నాగమద్దిలేటి మధు గోపాల్ శ్రీరాములు వీరం మురళీధర్ రెడ్డి రామచంద్రారెడ్డి గోపాల్ రెడ్డి అరుణ మధుర నాగ సాయి సుబ్బారావు ప్రశాంత్ నాగేంద్రబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# 28 వ సారిరక్తదానం చేసిన ఫోటోగ్రాఫర్ కిరణ్ కుమార్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 25:**
నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మల్లేశ్వరమ్మ అనే మహిళకు అపెండిక్స్ ఆపరేషన్ చేయడానికి బ్లడ్ తక్కువగా ఉందని వైద్యులు ఆపరేషన్ చేయలేదు వారి బంధువులు మదర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు. బ్లడ్ మురళిని సంప్రదించగా వెంటనే స్పందించి. వీడియో గ్రాఫర్ కిరణ్ కుమార్ కు ఫోన్ చేయగా వెంటనే స్పందించి. నంద్యాల ప్రభుత్వ హాస్పిటల్ లో ఓ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మదర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బ్లడ్ మురళి మాట్లాడుతూ ఇప్పటివరకు అత్యవసర సమయాలలో ఆపదలో ఉన్నవారికి 28 సార్లు రక్తదానం చేయడం జరిగింది. రక్తదానం చేసిన కిరణ్ కుమార్ ను మనమందరం ఆదర్శంగా తీసుకుని అత్యవసర సమయంలో రక్తదానం చేయడానికి ముందుకు వచ్చి ఆపదలో ఉన్న వారిని కాపాడాలని కోరుకుంటున్నాను కోరుకుంటున్నాను మదర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బ్లడ్ మురళి. హుస్సేన్ వలి . పేషంటు బంధువులు రక్తదాతను మనస్ఫూర్తిగా అభినందించారు.ం

# ఏపీలో బ్లాక్ చేసిన న్యూస్ చానళ్లను పునరుద్ధరించండి : ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులు

ఆంధ్ర ప్రగతి అమరావతి, జూన్25: ఏపీలో సాక్షి, టీవీ9, ఎన్టీవీ, 10టీవీ ప్రసారాలను పునరుద్ధరించాలంటూ ఢిల్లీ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. భావవ్యక్తీకరణ స్వేచ్ఛను ఎవరూ అడ్డుకోజాలరని న్యాయస్థానం స్పష్టం చేసింది. బ్లాక్ చేసిన చానళ్లను వెంటనే పునరుద్ధరించి, ప్రసారం చేయాలని ఆదేశించింది. ఈ మేరకు 15 మంది ఎంఎస్ఓలకు ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీ హైకోర్టు తీర్పుపై జాతీయ స్థాయి మీడియా సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. న్యూస్ బ్రాడ్ కాస్టర్స్ ఫెడరేషన్ (ఎన్ బీఎఫ్), న్యూస్ బ్రాడ్ కాస్టర్స్ అండ్ డిజిటల్ అథారిటీ (ఎన్ బీడీఏ) ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను స్వాగతించాయి. బ్లాక్ చేసిన న్యూస్ చానళ్లను పునరుద్ధరించాలని ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం అని ఎన్ బీఎఫ్ అభివర్ణించింది. భావ ప్రకటన స్వేచ్ఛ హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం వంటిదని, ఢిల్లీ హైకోర్టు తీర్పుతో ఆ విషయం మరోసారి స్పష్టమైందని వివరించింది. ఆంధ్రప్రదేశ్ లో కొత్త ప్రభుత్వం వచ్చాక కేబుల్ ఆపరేటర్లపై ఒత్తిడి తీసుకువచ్చారని ఆరోపించింది. ఇక, ఎన్ బీడీఏ స్పందిస్తూ... ఏ అంశాలు ప్రసారం చేయాలన్న దానిపై న్యూస్ చానళ్లకు స్వతంత్రత ఉంటుందన్న విషయాన్ని రాజకీయ పార్టీలు గుర్తించాలని హితవు పలికింది. మీడియా స్వేచ్ఛలో ఎలాంటి జోక్యాలు ఉండరాదని స్పష్టం చేసింది.

# మున్సిపల్ చైర్పర్సన్ పై జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం.

### - మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రవిచంద్ర కిషోర్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 25:
వైఎస్సార్సీపీ కార్యకర్తలు అండగా ఉంటామని, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసాపై జరిగిన దౌర్జన్యకర సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో వైఎస్సార్సీపీ కార్యకర్తలతో వారు సమావేశం నిర్వహించారు. ఇటీవల స్థానిక 29వ వార్డు సచివాలయంలో ముస్లిం మైనార్టీకి చెందిన మహిళ నంద్యాల మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా పై జరిగిన దౌర్జన్యం, దాడి యత్నం సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని శిల్పారవిరెడ్డి పేర్కొన్నారు. అలాగే నంద్యాల నియోజక పరిదిలో శిలాఫలకాలను విధ్వసం చేసిన వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని, నంద్యాలలో ప్రశాంత వాతావరణాన్ని కల్పించాలని పోలీసువారిని కోరుతున్నామన్నారు. ఇటీవల జరిగిన సంఘటనలను పోలీసు అధికారులకు తెలియజేసి తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరుగుతుందన్నారు. అలాగే భవిషత్తులో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చించడం జరిగింది.

# శ్రీశైలం క్షేత్రాభివృద్ధికి సమన్వయంతో అందరూ పాటుపడాలి

**-ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి.**

**-శ్రీశైల క్షేత్రాభివృద్ధి గురించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే బుడ్డా.**

**ఆంధ్ర ప్రగతి శ్రీశైలం జూన్ 25 :**
జూన్ 25 శ్రీశైల క్షేత్రాభివృద్ధి గురించి మంగళవారం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. శ్రీశైలం పుణ్యక్షేత్రం పరిపాలనా కార్యాలయ భవనంలోని సమావేశ మందిరంలో జరిగిన ఈ సమీక్షలో కార్యనిర్వాహణాధికారి డి. పెద్దిరాజు, ఉపకార్యనిర్వాహణాధికారిణి, దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అన్నీ విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు తదితర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ.. శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. క్షేత్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. శ్రీశైల క్షేత్ర అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక దృష్టి ఉందని, తదనుగుణంగా క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఉభయ తెలుగురాష్ట్రాలు, కర్ణాటక, మహారాష్ట్రాల నుంచే కాకుండా దేశం నలుమూలాల నుండి కూడా భక్తులు అధికసంఖ్యలో క్షేత్రాన్ని సందర్శించడం జరుగుతోందన్నారు. భక్తులరద్దీకి అనుగుణంగా క్షేత్రంలో మౌలికసదుపాయాల కల్పన పట్ల ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. ముఖ్యంగా



భక్తులు క్యూ లైన్లలో అధిక సమయం వేచి ఉండకుండా సులభతరంగా మరియు సంతృప్తికరంగా శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకునే ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా దేవస్థాన అతిథిగృహాలు, వసతిగదులలోని సదుపాయాలను మరింతగా మెరుగుపరచాలన్నారు. చెక్ లిస్టును రూపొందించుకుని ఎప్పటికప్పుడు గదులు, కాటేజీలలోని సదుపాయాల పట్ల ప్రత్యేకశ్రద్ధ కనబరచాలన్నారు. వారాంతపు సెలవురోజులలో, రద్దీరోజులలో క్షేత్రపరిధిలో ట్రాఫిక్ యిబ్బందులు ఏర్పడుతున్నాయని చెబుతూ, తగు ముందస్తు ప్రణాళికతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు తెలియజేశారు. రాబోయే యాభై సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని బృహత్తర ప్రణాళిక ఉండాలన్నారు. బృహత్తర ప్రణాళికను కూలంకుషంగా అధ్యయనం చేసి తగుచర్యలు చేపడతామన్నారు. సిబ్బంది అందరూ అంకితభావంతో విధులు నిర్వహిస్తూ, భక్తులకు సేవలు అందించాలన్నారు. అన్ని విభాగాలు కూడా పరస్పర సమన్వయంతో క్షేత్రాభివృద్ధికి పాటుపడాలన్నారు. అదేవిధంగా ఆలయపాలనలో జవాబుదారీతనం, పారదర్శకత ఉండాలన్నారు. క్షేత్రాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు మరియు పర్యావరణ పరిరక్షణలో భాగంగా పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. క్షేత్ర పరిధిలో విస్తృతంగా మొక్కలు నాటాలన్నారు. కాగా సమీక్షా సమావేశంలో ముందుగా కార్యనిర్వాహణాధికారి డి. పెద్దిరాజు మాట్లాడుతూ.. దేవస్థాన కార్యకలాపాలను వివరించారు. సాధారణ రోజులు, వారాంతపు రోజులు, పర్వదినాలలో భక్తులరద్దీ, భక్తులకు కల్పించబడుతున్న వసతి, దర్శన ఏర్పాట్లు మొదలైన అంశాలను శాసనసభ్యులవారికి వివరించారు. తర్వాత శాసనసభ్యులు అన్నప్రసాదాల వితరణను పరిశీలించారు. అన్నప్రసాద వితరణ భవనంలోనే అన్నప్రసాదాలను స్వీకరించారు.

# నందమూరి నగర్ లో కుళాయిలకు కలుషితమైన నీరు

**-పట్టించుకోని మున్సిపల్ అధికారులు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 25:
నంద్యాల పట్టణ శివారు ప్రాంతమైన నందమూరి నగర్ లో మంచినీటి కుళాయిలకు కలుషితమైన నీరు వస్తుంటే ఏమాత్రం పట్టించుకోని మున్సిపల్ అధికారులని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రజలు కలుషితమైన నీరు త్రాగి డయేరియా (అతిసారా వ్యాధి) తో బాధపడుతున్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని పాలకులు చెబుతున్న క్రింది స్థాయి అధికారులు ఏమాత్రం ప్రజల ఆరోగ్యాల ప్రాణాలపై కొంచెం కూడా జాగ్రత్తలు తీసుకోవడం లేదు అని అన్నారు.



నందమూరి నగర్ లో నాలుగైదు రోజులకు ఒకసారి అక్కడ పైపు లీక్ అయింది ఇక్కడ పైపు లీక్ అయింది అని మునిసిపల్ అధికారులు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇక్కడ చూడండి ఈ కుళాయికి ఎటువంటి నీరు వస్తుందో గత్యంతరం లేక అక్కడివారు ఆ నీరు తాగితే అతిచార వ్యాధితో ప్రాణాలు కోల్పోవడానికి మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు కారణమవుతారని అన్నారు. ఇప్పటికైనా నందమూరి నగర్ లో మునిసిపల్ అధికారులు అన్ని మంచినీటి పైపులను పరిశీలించి ఎక్కడైతే లీకేజీలు ఉన్నాయి అక్కడ తూతూ మంత్రం గా కాకుండా శాశ్వత పరిష్కారంలో భాగంగా లీకేజీలకు మరమ్మతులు చేసి ఆ ప్రాంత వాసులకు మంచినీటిని సరఫరా చేసి అక్కడి ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా చూడాలని అన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆశీస్సులు తీసుకున్న నంద్యాల ఎంపి డా.బైరెడ్డి శబరి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 25:
ఢిల్లీలోని పార్లమెంట్ భవనం ఆవరణలోని ప్రధానమంత్రి కార్యాలయంలో మంగళవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డా. బైరెడ్డి శబరి కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు.ఎంపి డా.బైరెడ్డి శబరితో పాటు ఆమె భర్త డా. శివచరణ్ రెడ్డి, తండ్రి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, తల్లి బైరెడ్డి భారతమ్మ, చిన్నాన బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, చెల్లెలు బైరెడ్డి శర్వాని లు కలిసి ప్రధానమంత్రి నరేంద్రమోడీతో కొద్దిసేపు ముచ్చటించి, బైరెడ్డి కుటుంబం ప్రధానమంత్రితో గ్రూప్ ఫోటో తీసుకున్నారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రధానమంత్రితో నంద్యాల పార్లమెంట్ కు ఉన్న విశిష్టత, ఎంపి లుగా ఎంపికైన నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతిగా, పీవీ నరసింహ రావు ప్రధానమంత్రిగా, పెండెకంటి వెంకటసుబ్బయ్య కేంద్ర మంత్రిగా,



గవర్నర్ గా చేసి ఉత్తమ పార్లమెంటరియన్ గా గుర్తింపు తెచ్చారని వివరించగా శబరి కూడా ఆ స్థాయిలో రాణించాలని ప్రధాని మోడీ డా. శబరిని దీవించారు. తన సంపూర్ణ సహకారం నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ప్రజలందరికి ఉంటుందని ఎంపి బైరెడ్డి శబరికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ భరోసా ఇచ్చారు.

# కాలువల శివారు ప్రతి ఎకరానికి నీరందాలి.!

**- రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు.**

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 25:
రాష్ట్రంలో వ్యవసాయానికి సంబంధించి సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పంట కాలువల శివారు ప్రతి ఎకరానికి నీరు అందేలా అధికారులంతా క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టాలని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు అన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో ముంపు సమస్య ఎదురు కాకూడదన్నారు. అన్నదాతకు మేలు జరిగేలా కాలువలు, డ్రైన్ల లో అవసరమైన ప్రక్షాళన పనులను యుద్ధ ప్రాతిపదికన పది రోజుల్లో మొదలు పెట్టేలా సమాయత్తం కావాలన్నారు. సచివాలయంలో మంగళవారం మంత్రి తన ఛాంబర్ లో జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సాయి ప్రసాద్, సలహాదారులు శ్రీ ఎం.వెంకటేశ్వర రావు, ఇంజనీర్ ఇన్ చీఫ్ శ్రీ నారాయణ రెడ్డి లతో కలిసి శాఖకు సంబంధించిన ఉన్నత ఇంజనీరింగ్ అధికారులు, అన్ని జిల్లాల ఎస్ ఇ. లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఐదేళ్ల ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టులు, కాలువలు, డ్రైన్లు, ఏటిగట్లు వంటి పనులు అస్తవ్యస్తంగా తయారయ్యాయి అన్నారు. ఆనాడు శ్రీ ఎన్టీ రామారావు, నేటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నీటిపారుదల శాఖకు అధిక ప్రాధాన్యతనిస్తూ పరిపాలన సాగించారన్నారు. ఆ ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు రైతాంగానికి మేలు జరగాలనే ఉద్దేశంతో బడ్జెట్ ఇబ్బందులు ఉన్నా ప్రత్యేక నిధులు ఇచ్చేందుకు సుముఖత తెలిపారన్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎటువంటి కష్ట నష్టాలు ఎదురుకాకుండా పంట కాలువలు, మురుగు, డ్రైన్ల లో ప్రక్షాళన పనులు పది రోజుల్లోగా చేపట్టేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రధానంగా తూడు, గుర్రపు డెక్క, మట్టి తొలగింపు పనులు చేపట్టాలన్నారు. కాలువలు, డ్రైన్ల



లో లాకులు, అవుట్ స్లూయిస్, షట్టర్ తలుపుల మరమ్మత్తు పనులు చేపట్టాలన్నారు. ఈ ఏడాది ఈ పనులు చేపట్టా లంటే ఏప్రిల్ నాటికి ప్రతిపాదనలు, మే నెలలో టెండర్లు ఖరారు వంటివి జరిగితే వేసవి లో పనులు జరిగి ఉండేవని, వీటిపై ఎందుకు దృష్టి పెట్టలేదని అధికారులను మంత్రి ప్రశ్నించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చిన్నపాటి వర్షానికి వేలాది ఎకరాల పంట పొలాలు ముంపుకు గురై రైతాంగం ఆర్థికంగా నష్టపోయిం దన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో గోదావరి ఏటి గట్ల పటిష్టతకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఏటి గట్లు బలహీన ప్రాంతాల్లో అవసరమైన సామాగ్రిని సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో పోలవరం తోపాటు ఇతర ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలు గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన విధ్వంసానికి గురయ్యాయి అన్నారు. ప్రధానంగా అన్నమయ్య, ఫించా, గండ్లకమ్మ, పులిచింతల ప్రాజెక్టులను పట్టించుకోక పోవడంతో అవి ధ్వంసమైన విషయం తెలిసిందే అన్నారు. సాగునీటికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రాజెక్టుల వద్ద, రిజర్వాయర్ వద్ద మరమ్మతు పనులు చేపట్టాలని మంత్రి సూచించారు. నదుల అనుసంధానం ద్వారా కరువు రహిత రాష్ట్రంగా సస్య శ్యామలమయ్యే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి తెలిపారు.

ఆనంతరం తన కార్యాలయంలో పాత్రికేయ సమావేశం నిర్వహించి రైతు శ్రేయస్సు కోసం ప్రభుత్వం తీసుకోబోతున్న చర్యలను మంత్రి పాత్రికేయులకు వివరించారు.

రాష్ట్రంలో వ్యవసాయానికి సంబంధించి సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పంట కాలువల శివారు వరకు ప్రతి ఎకరానికి నీరు అందేలా అధికారులంతా క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టాలని మంత్రి అన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో ముంపు సమస్య ఎదురు కాకూడదన్నారు. అన్నదాతకు మేలు జరిగేలా కాలువలు, డ్రైన్ల లో అవసరమైన ప్రక్షాళన పనులను యుద్ధ ప్రాతిపదికన పది రోజుల్లో మొదలుపెట్టేలా సమాయత్తం కావాలన్నారు.

1) కాలువల శివారు ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలి .
2) రైతాంగానికి మేలు జరిగేలా అత్యవసర పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి.
3) పంట కాలువలు, డ్రైన్ల లో తూడు, కాడ, గుర్రపు డెక్క మట్టి తొలగింపు పనులు చేపట్టాలి.
4) నీటి ఆటంకం ఎదురుకాకుండా ప్రాజెక్టుల మరమ్మతు పనులు చేపట్టాలి.
5) గత ప్రభుత్వం నీటిపారుదల శాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది.
6) డెల్టా ప్రాంతంలో కూడా క్రాప్ హాలిడే తీసుకురావడం శోచనీయం.

ధవళేశ్వరం, నాగార్జున సాగర్, శ్రీశైలం నుంచి విడుదల చేసే నీటిని సద్వినియోగం చేసుకోవడానికి ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నామని, అన్నదాతకు సేవ చేసే మహాభాగ్యం నీటి పారుదల శాఖ కు ఉన్న ఒక అద్భుతమైన అవకాశం అని మంత్రి శ్రీ రామా నాయుడు పాత్రికేయులకు స్పష్టం చేశారు.

# ప్రజల భవిష్యత్‌తో ఆడుకుంటున్నారు

**బ్లూ మీడియాపై శివాజీ సంచలన వ్యాఖ్యలు..**




ఆంధ్ర ప్రగతి అమరావతి, జూన్25:
బ్లూ మీడియాపై నటుడు శివాజీ సంచలన వ్యాఖ్యలు చేశారు. అక్రమ సంపాదనే ధ్యేయంగా జర్నలిజం ముసుగులో కొందరు తమ చానళ్లలో ఏపీపై విషం చిమ్ముతున్నారని, అలాంటి వారిని నమ్మొద్దని పిలుపునిచ్చారు. కొందరు జర్నలిస్టుల ముసుగులో ఉన్న ఎర్నలిస్టులు.. వాళ్లు అనుకున్న రాజకీయ పార్టీలను అధికారంలోకి తేవడానికి ప్రజల భవిష్యత్‌తో ఆడుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి వారిని బయటికి తరిమేస్తేనే ఆ చానళ్లు బాగుపడతాయంటూ హితవుపలికారు. ఇలాంటి బ్లూమీడియాను ప్రజలను అస్సలు నమ్మొద్దన్నారు. పొట్టోడు అంటూ ఓ వ్యక్తి గురించి ప్రస్తావిస్తూ... అమరావతిపై ఇన్నాళ్లూ తప్పుడు ప్రచారం చేశారని, మళ్లీ ఇప్పుడు సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు సపోర్ట్ చేస్తున్నట్లు నటిస్తున్నారని చెప్పారు. ఇలా నటించి చివరకు వాళ్ల అసలు డ్రామా మొదలుపెడతారని, ఇలాంటి వారిని ఏపీ ప్రజలు దూరం పెట్టాలని శివాజీ పేర్కొన్నారు


# వైసీపీ తొలిఅడుగు.. బిజెపి వైపా.? కాంగ్రెస్ వైపా.?

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 25:
ఏపీలో చిత్తుగా ఓడిపోయిన వైసీపీ.. ప్రాధాన్యం కోల్పోయింది. అయితే.. ఇది రాష్ట్ర స్థాయిలో! కానీ, జాతీయ స్థాయిలో చూసుకున్నప్పుడు మాత్రం వైసీపీకి కొంత మేరకు ప్రాధాన్యం ఉంది.నలుగురు ఎంపీలు దక్కారు. నిజానికి ఇద్దరు ఎంపీలను దక్కించుకున్న పార్టీలు కూడా.. ప్రాధాన్యం నిలబెట్టుకుంటున్నాయి. కేంద్రంలోని జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు వీరిని తమకు సాధ్యమైనంత ఎక్కువగా ఆకర్షించే పనిలో ఉన్నాయి. తాజాగా లోక్‌సభ స్పీకర్ వివాదం తెరమీదికి వచ్చిన విషయం తెలిసిందే. సంప్రదాయాలకు భిన్నమైన రీతిలో తొలిసారి పార్లమెంటులో ఎన్నిక జరుగుతోంది.

ఒకవైపు.. బీజేపీ నాయకుడు(ఎన్డీయే కూటమి), మాజీ స్పీకర్ ఓం బిర్లా, మరో వైపు.. కాంగ్రెస్ నేత, కేరళకు చెందిన కె. సురేష్ లు స్పీకర్ పదవి కోసం పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం నిర్వహించే ఎన్నిక ప్రక్రియ ఆద్యంతం ఇంపార్లెంట్‌గా మారింది. ఇక్కడ ఎన్డీయే కూటమి ఓడిపోకపోవచ్చు. కానీ, ఎన్నిక జరగడం ద్వారా. ఆ పార్టీని ఇరుకున పెట్టాలనేది కాంగ్రెస్ కూటమి లక్ష్యం. అయితే..ఈ క్రమంలో ఒక్క ఎంపీ స్థానం ఉన్న పార్టీకి కూడా ప్రాధానం దక్కుతోంది. 'మీ ఓటు ఎటు?' అంటూ




రెండు కూటములు ఫోన్లుచేస్తున్నాయి. అటు ఎన్డీయే, ఇటు ఇండియా కూటముల్లో లేని పార్టీలకు.. ఉదాహరణకు వైసీపీ వంటివి ఎటు ఉంటాయనేది ఆసక్తిగా మారింది.ఇలా చూసుకుంటే.. పార్లమెంటులో వైసీపీ తొలి అడుగు ఎటు వేస్తుంది? అనేది ఉత్కంఠకు దారితీసింది. నిజానికి ఎన్నికలు ముగిసిన తర్వాత.. నలుగురు ఎంపీలు మాత్రమే గెలిచిన తర్వాత జగన్ ఈ విషయంలో స్పష్టత ఇచ్చారు. బీజేపీ వెళ్లి చంద్రబాబుతో చేతులు కలిపి తమను ఓడించిందని ఆయన చెబుతూనే.. పార్లమెంటుకు



వచ్చే సరికి మాత్రం.. తమ ప్రాధాన్యం మోడీకేనని అన్నారు. దీంతో ఇప్పుడు పార్లమెంటు స్పీకర్ ఎన్నిక సమయంలో వైసీపీ మోడీకి అనుకూలంగానే ఓటు వేస్తుందని భావించవచ్చు.

కానీ, ఇక్కడే బిగ్ ట్విస్ట్ తెరమీదికి వచ్చింది.వైఎస్ కుటుంబానికి సన్నిహితంగా ఉన్న కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తాజాగా జగన్‌తో భేటీ అయినట్టు వార్తలు వస్తున్నాయి. "మీ నలుగురు మావైపు ఉండేలా చూడండి" అని డీకే అభ్యర్థించినట్టు తెలిసింది. దీంతో జగన్ ఎటు ఉంటారంటూ.. జాతీయ మీడియా కూడా వ్యాఖ్యలు చేస్తుండడం గమనార్హం. కానీ, జగన్‌పై ఉన్న కేసులు.. ప్రస్తుత పరిస్థితిలో తనకు రక్షణ వంటివి చూసుకుంటే మోడీ వైపే జగన్ ఎంపీలు అడుగులు వేయడం ఖాయమని.. ఎన్డీయే కూటమి బలపరిచిన స్పీకర్ ఓం బిర్లాకే ఓటేయొచ్చని జాతీయ మీడియా చెబుతుండడం గమనార్హం. మరి ఏం జరుగుతుందో చూడాలి.